ప్రజాశక్తి

గురువారం 13 జూన్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సభకు హాజరైన ప్రజలు; స్తంభించిన ట్రాఫిక్ (అంతర్‌చిత్రంలో)

కూటమిలో ఉత్సాహం

ప్రధాని మోడీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్

• భారీగా తరలివచ్చిన శ్రేణులు • ట్రాఫిక్ ఆంక్షలతో అవస్థలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి: కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు వద్ద బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చాయి. జిల్లాల్లోనూ కూటమి నేతలు, కార్యకర్తల్లో సందడి వాతావరణం నెలకొంది. విజయవాడ రామవరప్పాడు నుంచి హనుమాన్ జంక్షన్ వరకు జాతీయ రహదారి ప్రమాణ స్వీకార హోర్డింగులు, ఫ్లెక్సీలతో నిండిపోయింది. సభా ప్రాంగణం చిన్నదిగా ఉండటం, ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో పలు చోట్ల కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదితరులు హాజరవ్వడంతో సభా ప్రాంగణం వద్దకు వెళ్లే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేశారు. కోల్‌కతా - చెన్నై జాతీయ రహదారి 16పై ఉంగుటూరు మండలం (మిగతా 2లో)

కొల్లుకే మంత్రి పీఠం

• జాక్‌పాట్ కొట్టిన కెపి సారథి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో మచిలీపట్నం నియోజకవర్గం నుండి ఎంఎల్‌ఎగా గెలుపొందిన కొల్లు రవీంద్రకు మరోసారి మంత్రి పదవి దక్కింది. అలాగే ఏలూరు జిల్లా నూజివీడు నుండి ఎన్నికైన కెపి.సారథి జాక్‌పాట్ కొట్టారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మంత్రిగా కొల్లు, సారథి ప్రమాణ స్వీకారం చేశారు. అయితే శాఖ కేటాయింపుపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఆయన గెలుపొందిన రెండుసార్లూ చంద్రబాబు మంత్రివర్గంలో చోటు లభించింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో కూటమి పార్టీలకు చెందిన ఎంతో మంది అనుభజ్ఞులు ఉన్నా పార్టీకి వీర విధేయుడిగా ఉండటంతోనే రవీంద్రకు మంత్రి బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి అప్పగించారని టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నాయి. 1995లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన కొల్లు తొలుత మచిలీపట్నంలోని ఓ డివిజన్‌కు అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తెలుగు యువత జిల్లా అధ్యక్షునిగా, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా ఆయా వర్గాలను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య పరిచే కార్యక్రమాల్లోనూ

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి

పాల్గొన్నారు. రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుంచి పార్టీ అధిష్టానం పట్ల విధేయతతో ఉన్నారు. పొలిట్ బ్యూరోలో చోటు సంపాదించారు. 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొల్లు రవీంద్ర... చంద్రబాబు మంత్రి వర్గంలో వివిధశాఖలు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనపై హత్యకేసు నమోదైంది. దీంతో ఆయనకు 54 రోజులపాటు జైలు శిక్ష పడింది. మద్యం వ్యవహారంలోనూ (మిగతా 2లో)

ఉమ్మడి కృష్ణాలో ఒకే ఒక్కడు

నిరాశలో బోండా, వెనిగండ్ల, శ్రీరాం, మండలి

బోండా

వెనిగండ్ల

శ్రీరాం

మండలి

ప్రజాశక్తి-విజయవాడ

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఒకేఒక్కరికి చంద్రబాబు మంత్రివర్గంలో చోటుదక్కింది. మచిలీపట్నం ఎంఎల్‌ఎ కొల్లు రవీంద్రకు తప్ప మరొకరికి చోటు దక్కలేదు. ఉమ్మడి కష్ణాజిల్లా నుండి మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ), వెనిగండ్ల రాము (గుడివాడ), శ్రీరాం తాతయ్య (జగ్గయ్యపేట), బోండా ఉమా (విజయవాడ సెంట్రల్) మంత్రి పదవులు ఆశించారు. అయితే సామాజిక సమీకరణలు, పొత్తుల నేపథ్యంలో ఉమ్మడి కష్ణాకు ఒకే ఒక్క మంత్రి పదవి దక్కింది. మంగళవారం అర్థరాత్రి సమయంలో నూతన మంత్రుల జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. ఆజాబితాలో కష్ణాజిల్లా నుండి కొల్లు రవీంద్రకు మంత్రిగా అవకాశం లభించింది. దీంతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్‌ఎగా ఎన్నికైన బోండా నిరాశలో ఉన్నారు. ఆయనకు ఈసారి తప్పనిసరిగా మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం జరిగింది. అంతేగాక ఆయన కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆశలు నెరవేరకపోవడంతో ఉమాతోపాటు ఆయన అనుచరుల్లో నిస్తేజం నెలకొంది. బొండాతోపాటు ఆయన అభిమానులు, టిడిపి శ్రేణులు చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్లినా ఏ మాత్రం ఉత్తేజం, ఉత్సాహం కనిపించలేదు. తీవ్ర నిరుత్సాహానికి గురైన పలువురు బోండా ఇంటి వద్దనే ఉండిపోయారు. 2014లో గెలిచినా ఆనాడు కూడా బోండాకు మంత్రి పదవి దక్కలేదు. ఆ సమయంలో తమ అధినేత చంద్రబాబుపై ఆయన ఒకానొక దశలో రుసరుసలాడిన విషయం కూడా తెలిసిందే. అయితే ఈసారీ మంత్రి పదవి దక్కకపోవడంలో ఆంతర్యం ఏమిటనే దిశగా నియోజకవర్గంలో పెద్దఎత్తున చర్చ సాగుతోంది. చివరకు ఇది ఎటు దారి తీస్తుందోనని ఆయన అభిమానులు చర్చించుకంటున్నారు.

నేటి నుండి బడులు

• ముగిసిన వేసవి సెలవులు • తొలిరోజు నుండే పూర్తి సమయ వేళలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నెలన్నర తరువాత బడి గంట మోగింది. వేసవి సెలవులు ఈ నెల 11వ తేదీ వరకు ప్రకటించినా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో 12 వరకు పొడిగించారు. దీంతో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 13వ తేదీ గురువారం నుండి పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలిరోజు నుండే రెండు పూటలా బడులు నిర్వహించే విధంగా ఇప్పటికే అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలిచ్చారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలలకు చేరాయి. తొలిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు విద్యా కానుక కిట్లను అందజేయనున్నారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. గురువారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, ఈ ఏడాది తొలిరోజు నుండే పూర్తి స్థాయిలో పాఠశాలలు పనిచేయనున్నాయని, ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో 1,454 విద్యా సంస్థలు

ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ, అన్ ఎయిడెడ్ వివిధ ప్రయివేటు పాఠశాలలు కలిపి మొత్తం 1,454 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 3.27 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ అధీనంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్, రెసిడెన్షియల్, సంక్షేమ విద్యా సంస్థలు 921 పాఠశాలలు ఉండగా వీటిల్లో 1.24 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అలాగే వివిధ ప్రయివేటు విద్యా సంస్థలు 533 ఉండగా వాటిల్లో 2.09 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా వివిధ పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. నాడునేడు మొదటి దశలో ప్రధానంగా మరుగుదొడ్లు, ఫర్నిచర్‌తో పాటు విద్యుత్ సౌకర్యంతో పాటు తాగునీటి

సౌకర్యం ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు. రెండో దశ పనుల్లో అదనపు తరగతుల కొరతను తీర్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పాఠశాలల్లో అదనపు తరగతుల గదుల నిర్మాణం కొనసాగుతుందని, ఈ నెలాఖరుకు కొంత వరకు పూర్తవుతాయని తెలిపారు.

గోరుముద్ద అమలు

ఈ విద్యా సంవత్సరం తొలిరోజు నుండే గోరుముద్ద కార్యక్రమం అమలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతి రోజూ ఒక ప్రత్యేక వెరైటీ వంటకంతో నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయనున్నారు. దీనిపై ఇప్పటికే ఆయా పాఠశాలల పరిధిలో నిపుణులకు శిక్షణ అందించారు. విద్యార్థులకు వారంలో ఐదు రోజులు కోడిగ్రుడ్లు, మూడు రోజులు చిక్కీలు, రాగి జావ వంటివి అందించే విధంగా ఏర్పాట్లు చేశారు.

మొదటిపేజీ తరువాయి

కూటమిలో ఉత్సాహం

పొట్టిపాడు టోల్‌ప్లాజా నుంచి విజయవాడ రామవరప్పాడు రింగు సెంటర్ వరకు ప్రజా, సరుకు రవాణా వాహనాలను దారి మళ్లించారు. దీనికితోడు గన్నవరం, కేసరపల్లి పరిసర ప్రాంతాలను పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద, రామవరప్పాడు రింగు సెంటర్ వద్ద, కేసరపల్లి-కంకిపాడు రూట్లో ఉప్పులూరు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. పాసులులేని వాహనాలను నిలిపివేశారు. ఉత్తరాంధ్ర, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి తదితర జిల్లాల నుంచి వచ్చిన వాహనాలు పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద, రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు చెందిన వాహనాలు రామవరాప్పాడు వద్ద, కృష్ణా జిల్లా మచిలీపట్నం, అవనిగడ్డ, పెనమలూరు, పామర్రు నియోజకవర్గాల నుంచి వచ్చిన వాహనాలు ఉప్పులూరు వద్ద నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకే కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈనేపథ్యంలోనే కూటమి పార్టీల కార్యకర్తలు పొట్టిపాడు వద్ద పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బారికేడ్లను నెట్టుకుంటూ వాహనాలతో సభా ప్రాంగణానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇలా ముందుకు వచ్చిన వాహనాలను మరికొంత దూరం వెళ్లాక పోలీసులు నిలిపివేశారు. ద్విచక్ర వాహనాలను సైతం సభా ప్రాంగణానికి మూడు కిలో మీటర్ల దూరంలోనే నిలిపివేశారు. ఉదయం 8 గంటలకు సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ క్రమంలోనే రద్దీని చూసి కొందరు వెనుదిరిగారు. వీరంతా వాహన పార్కింగ్ ప్రాంతాల్లోనూ, సభా స్థలికి సమీపంలో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్కిన్లపైనే ప్రమాణ స్వీకారాన్ని తిలకించారు. సభా స్థలి వద్దకు వచ్చిన వారికి మంచినీరు, అల్పాహారం అందించారు. పార్కింగ్ ప్లేస్‌ల్లో ఉన్నవారు మాత్రం తాగునీటికి ఇబ్బంది పడ్డారు.

కిలో మీటర్ల మేర నడక

పాస్‌లు లేక వాహనాలను నిలిపివేయడంతో కూటమి పార్టీల కార్యకర్తలు కిలో మీటర్ల మేర నడిచి ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రాంగణం నిండిపోవడంతో ఎల్ఇడి స్క్రీన్లపైనే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించారు.

వివిఐపి గ్యాలరీల వద్ద తోపులాట

పొట్టిపాడు, రామవరప్పాడు రింగ్‌ల వద్ద వివిఐపి పాస్‌లున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. ట్రాపిక్‌కు క్రమబద్ధీకరించడానికి, వివిఐపిల వాహనాలను వేదిక వద్దకు పంపడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను ఉంచి సభా వేదిక వద్ద వివిఐపి, ట్రిబుల్ ఏ పాస్‌లు ఉన్న గ్యాలరీకి వెళ్లే సమయంలోనూ పాస్‌లు పరిశీలించడానికి అధికారులు గంటలు గంటలు సమయం తీసుకున్నారు. ఆయా గ్యాలరీలకు వెళ్లేటప్పుడు, సభ ముగిసి తిరిగి వచ్చేటప్పుడు ఆయా గ్యాలరీల వద్ద తోపులాట చోటుచేసుకుంది. తిరిగి వచ్చే సమయంలో వివిఐపి ట్రిబుల్ ఏ పాస్‌లున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ఇక్కడ వాహనాలు రోడ్డుపైకి రావడానికి గంటన్నరకుపైగా సమయం పట్టింది.

కొల్లుకే మంత్రి పీఠం

వైసిపి ప్రభుత్వం మరో కేసు నమోదు చేసింది. అయినా వెనుకడుగు వేయకుండా ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపి ఇచ్చిన అన్ని ఆందోళన పోరాట కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ క్రమంలోనే కొల్లు కృషిని గుర్తించి మరోసారి చంద్రబాబు మంత్రి పదవిని అప్పగించారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. తన మామ నడకుదిటి నరసింహారావు ప్రోత్సాహంతో కొల్లు 2005లో రాజకీయ ప్రవేశం చేశారు. 2007లో తెలుగు యువత కష్ణాజిల్లా అధ్యక్షునిగా సేవలందించారు. 2009 ఎన్నికల్లో మచిలీపట్నం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రజా సమస్యలపై ఉద్యమించిన ఆయన 2014 ఎన్నికల్లో ఘన విజయం సాధించి చంద్రబాబు మంత్రివర్గంలో పలు శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో మూడోసారి పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. 2019 - 2024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం కొల్లు రవీంద్రపై అనేక కేసులు పెట్టింది. 2024 ఎన్నికల్లో 59,242 ఓట్ల భారీ మెజార్టీతో విజయకేతనం ఎగుర వేశారు. చంద్రబాబుకు విధేయుడిగా, నారా లోకేష్‌కు ఆప్తుడిగా ఉన్న కొల్లు రవీంద్రకు మంత్రివర్గంలో స్థానం లభించడం పట్ల బందరులో ఆయన అనుచరులు, అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఇప్పటి వరకు మచిలీపట్నం నుండి ఐదుగురు మంత్రులుగా పని చేశారు. 1989లో వడ్డీ రంగారావు (టిడిపి), 1990లో పేర్ని కష్ణమూర్తి (కాంగ్రెస్), 1999లో నడకుదిటి నరసింహారావు (టిడిపి), 2014లో కొల్లు రవీంద్ర (టిడిపి), 2019లో పేర్ని నాని (వైసిపి) మంత్రులుగా సేవలందించారు. ఇప్పుడు మళ్లీ కొల్లు రవీంద్రకు అవకాశం లభించింది.

ఉమ్మడి కష్ణాకు ఒకే ఒక్క మంత్రి పదవి

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఒకేఒక్కరికి మంత్రివర్గంలో చోటుదక్కింది. మచిలీపట్నం ఎంఎల్ఎ కొల్లు రవీంద్రకు తప్ప మరొకరికి చోటు దక్కలేదు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో నూతన మంత్రుల జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. ఆజాబితాలో కష్ణాజిల్లా నుండి కొల్లు రవీంద్రకు మంత్రిగా అవకాశం లభించింది.

పార్థసారథికి జాక్‌పాట్

చంద్రబాబు మంత్రివర్గంలో కొలుసు పార్థసారథికి స్థానం దక్కింది. గత ఎన్నికల్లో కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం నుండి వైసిపి తరపున ఎంఎల్ఎగా గెలుపొందిన ఆయన ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు టిడిపిలో చేరారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం నుండి టిడిపి తరపున పోటీచేసి విజయం సాధించి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. మొవ్వ మండలం కారకంపాడు గ్రామానికి చెందిన ఆయన నియోజకవర్గాల పునర్విభజనకు ముందు 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఉయ్యూరు నుండి పోటీచేసి ఎంఎల్ఎగా విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009 జరిగిన ఎన్నికల్లో ఉయ్యూరు స్థానంలో ఏర్పడిన పెనమలూరు నియోజకవర్గం నుండి మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖరెడ్డి మంత్రివర్గంలో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంట్ నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన టిడిపి అభ్యర్థి కొనకళ్ల నారాయణరావు చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత వైసిపి జిల్లా అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ పటిష్టతకు కషి చేసిన సారథి 2019లో పెనమలూరు నుండి పోటీ చేసి విజయం సాధించారు. వైసిపి ప్రభుత్వం రెండుసార్లు మంత్రివర్గ విస్తరణ జరిగినా సారథికి చోటుదక్కలేదు. దీంతో అసంతప్తితో ఉన్న ఆయన ఎన్నికలకు ముందు వైసిపి వీడి టిడిపిలో చేరారు. అయితే సీట్ల సర్దుబాటులో భాగంగా ఆయన కష్ణాజిల్లా నుండి విడిపోయిన ఏలూరు జిల్లా నూజివీడు నుండి పోటీ చేసి విజయం సాధించారు. బిసి సామాజిక వర్గానికి చెందిన సారథికి చంద్రబాబు తన మంత్రివర్గంలో స్థానం కల్పించారు.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 880/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao& others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o late M.Sambasivarao Hindu aged 24years.L.R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao, Hindu aged21 years. L.R of R5
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar Vijayawada-3

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు రెస్పాండెంట్స్ / ప్రతివాది అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 878/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao& others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o late M.Sambasivarao Hindu aged 24years.I.R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao,Hindu aged21 years. L .R of R5
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar Vijayawada-3

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 877/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma &2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao& others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o late M.Sambasivarao Hindu aged 24 years. L.R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao,Hindu aged21 years. L .R of R5
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar, Vijayawada-3

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIUNAL CUM -ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE AT VIZIANAGARAM.
M.O.P.No.111/2023

Between:-
Thallapudi Pydiraju and 2 others. ....Petitioners.
And:-
Sri. Konala Lankkayya and 2 others. .... Respondents.

NOTICE TO THE 2nd RESPONDENT

R2. Batthina Transporters., MG Partner Ram Mohana Rao, owner of the Lorry bearing No. AP 16 TJ 6246, residing at Plot No.7, Javaharauto Nagar, Vijayawada, Krishna District.

Please take notice that the above matter stands posted to 28.06.2024 for the appearance of the 2nd respondent before the Honourable Court of the Motor Accident Claims Tribunal cum Additional District & Sessions Judge at Vizianagaram by 10.30 a.m. If you fail to appear before the said Honourable court by **10.30 a.m., on 28.06.2024** in person or through an advocate, the above matter will be decided in your absence and ex parte.

CH.Damodar Rama Mohana Rao(Damu)
Advocate for the petitioners.
Vizianagaram, Cell No: 9393328926

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగ్గులోతు సత్యవతి** భర్త : గుగ్గులోత్ గోపినాయక్, వయస్సు : 27 సం॥, నివాసం: ఇ.నెం. 2-155/5, మాచినేనిపాలెం గ్రామం, వత్సవాయి మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావునసదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు,కోర్టువివాదములుతదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్.జిల్లా, జగ్గయ్యపేట సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా వత్సవాయి మండలం, మాచినేనిపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలోని మాచినేనిప్రాలెం గ్రామ ఆర్ఎస్ నెం. 65/1సి, **డాక్యుమెంట్ నెం.4818/2024** నందు 193.6 చ॥గ॥ (లేక య. 0.04 సెంట్లు) ఖాళీ స్థల నివేశన స్థలం ఇందులో నిరిమ్రంచబడిన ఆర్‌సిసి యిల్లు డోర్ నెం. 2-155/5, గల యింటికి హద్దులు :**తూర్పు** : సిసి రోడ్డు, **దక్షిణము** : దారావతు సక్రు ఖాళీ స్థలం, **పడమర** : బాదావతు దాసు నాయక్ గారి భూమి, **ఉత్తరం** : గుగ్గులోతు చిన్న గోపినాయక్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, 9848022542

మహారాజశ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు విజయవాడ
ఐ.పి.నెం.50/2023

బిట్వీన్:
షేక్. బాజి .... పిటిషనర్
మరియు
సోమిశెట్టి. తిరుమలకుమార్ వగైరాలు ....రెస్పాండెంట్స్

టు,
1. సోమిశెట్టి తిరుమలకుమార్, S/o not known, హిందూ, వయస్సు 32 సం.లు, ప్రైవేటు ఫైనాన్స్ నివాసము, డోర్ నెం: 33-3-28, రామానాయుడు వీధి, స్వాతి ప్రెస్ రోడ్, సూర్యారావు పేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. 520002. రెస్పాండెంటు నెం-1.

పిటీషనరు మీ పై వేసిన పై తెలిపిన ఇన్సాల్వెన్సీ పిటిషను కేసులో మీరు రెస్పాండెంటు నెంబరు-1 అయిఉన్నారు మీ హాజరు నిమిత్తము కోర్టు వారు అనేక నోటీసులు పంపిననూ మీరు తీసుకొనలేదు. కావున ఇందు ద్వారా తెలియ చేయుట ఏమనగా పై పిటిషను దావాలో మీ యొక్క హాజరు నిమిత్తము ది.20-06-2024 న ఉదయము 10-30 ని. లకు మీరు కోర్టు వారి యెదుట మీ ప్రతివాదనకు సంబంధించిన యావత్తు దస్తావేజులతో సహా హాజరు కావలసినదిగా లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 20-06-2024
షేక్.బాజీ, అడ్వొకేట్,
విజయవాడ. సెల్: 8341139575
విజయవాడ తేదీ.12-06-2024

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 874/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao& others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o late M.Sambasivarao Hindu aged 24years. L .R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao, Hindu aged 21 years. I.R of R5
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar, Vijayawada-3

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 875/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao & others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o Late M.Sambasivarao, Hindu aged 24years.L.R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao, Hindu aged 21 years. L .R of R5
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopala chary market, Ram nagar, Gandhinagar, Vijayawada -3

పై నెంబరు కోర్టు లో రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8లకు పైనల్ డిక్రీ పిటీషన్‌లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 879/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao & others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o Late M.Sambasivarao Hindu aged 24years. (L .R.s for R5)
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao, Hindu aged21 years.(L .R.s for R5)
R-8 : Damu AppaRao,S/o late Subrahamanyam, L.R.of R4, Hindu aged 22 years R/o R7 to R8 D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar Vijayawada-3
R-16 : Ch. Jagadamba w/o late Kanaka Rao, Hindu aed 58,
R-17 : Ch.Abiram s/o late ch.Kanaka Rao,Hindu aged 19,
R-18: Ch.Sunny S/o late Ch.Kanakarao hindu aged bout 18 (R16, R17, R18) L.R.S.of R3, R/o D.No: D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar ,Vijaya wada -3.

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7, ఆర్-8, ఆర్-16, ఆర్-17,ఆర్-18లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No. 876/2023
In I.A No. 299/2016 FDP
In O.S No: 1135 / 2010

Between :-
Smt. Goduma Padma & 2 others ......Petitioner / Plaintiff
and
Chirigudi AppaRao & others ......Respondent / Defendant

To,
R-6: Mogga Narasimha Murthy S/o Late M.Sambasivarao Hindu aged 24 years, L . R of R5
R-7: Mogga Siva Parvathi D/o late Sambasivarao, Hindu aged 21 years, L . R of R5
R-8:Damu AppaRao,S/o late Subrahamanyam, Hindu aged 22 years, L.R of R4, R/o (R7 to R8) D.No. 24-7-4, Rajagopalachary market, Ramnagar, Gandhinagar, Vijayawada-3
R-9 : Ch.Suguna w/o late Venkata Rao, Hindu aed 58, I.R of R2
R-10 : Ch.Sai Grand s/o late ch.Venkata Rao, Hindu aged 20, L.R of R2
R-11: Ch.Praveen Grand S/o late Ch.Venkata rao L.R of R2 hindu aged bout 18 L.R of R2
R/o (R9,R10, R11) Rajeev nagar, Vambay Colony , Vijayawada -15

పై నెంబరు కోర్టు లో ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అయిన ఆర్-6, ఆర్-7,ఆర్-8, ఆర్-9, ఆర్-10, ఆర్-11లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 28-06-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-06-2024
ఇట్లు:- కోలా పతాంజలి, వి.శ్రీనివాసరావు
పిటిషనర్ / వాది తరపు న్యాయవాదులు
విజయవాడ-2. ఫోన్: 94411 75597

సమస్యలతో స్వాగతం

- నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం
- మూడేళ్లుగా మెయింటినెన్స్ గ్రాంట్ కోసం ఎదురుచూపు

.కోట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో పనిచేయని మంచినీళ్ళ కుళాయిలు

పునాదుల్లోనే ఉన్న నిర్మాణం

9వ వార్డులోని పట్టా మోహన్‌రావు హైస్కూల్

ప్రజాశక్తి పెడన : రాష్ట్ర ప్రభుత్వం కొలువు తీరిన మరుసటి రోజు నుంచి పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి. గత మూడేళ్లుగా కనీసం మెయిం టినెన్స్ గ్రాండ్‌లు కూడా లేకపోవడంతో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు సహకారంతోనే మౌలిక విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. వివరాల్లోకెళితే పెడన పట్టణ, రూరల్ ప్రాంతంలో 9 జిల్లా పరిషత్ ఉన్నత, 51 మండల పరిషత్, 7 అప్పర్ ప్రైమరీ అలాగే ఏపీఎస్ జడ్ ఆర్ 1 ఉన్నాయి. వీటిలో 1834 మంది బాలురు, 2468 మంది బాలికలు ప్రభుత్వ రికార్డుల ప్రకారం విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత, 12 మండల పరిషత్ పాఠశాలలు నాడు నేడు గత ప్రభుత్వం మొదటి, రెండవ విడతలలో అదనపు తరగతి గదులు, విద్యార్థుల సైకిల్ స్టాండ్లు, మంచినీటి సౌకర్యం, ఫర్నిచర్ మొదలగు సౌకర్యాలు కల్పించేందుకు నిధులను విడుదల చేసింది. కానీ వీటిల్లో చాలాచోట్ల అరకొరగాని పనులు చేసి నిధులను దోచుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకానొక సందర్భంలో పట్నంలోని ఒక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ నిధులకు సంబంధించి గోల్మాల్ జరిగాయని ఆరోపణలు కూడా వచ్చాయి. ఉన్నతాధికారులు విచారించి సదరు ప్రధాన ఉపాధ్యాయురాలిని సస్పెండ్ కూడా చేశారు. అంతేకాకుండా పట్నంలోని మరో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదరు గుత్తి గారు ప్రధాన ఉపాధ్యాయురాలు నిధులను డ్రా చేసి పనులు నిర్వహించలేదు. వీటిపై ఆరోపణ రావడంతో ప్రధాన ఉపాధ్యాయురాలు వేరే ప్రాంతానికి బదిలీ చేశారు కానీ నేటికీ ఆ స్కూలు చెందిన కోటీ తొంబై లక్షలు గ్రాండ్ తో నిర్మాణ పనులు జరగలేదు. కేవలం పునాదులు కూడా వేయకపోవడం అటు నాయకులు అధికారుల పనితీరుకు అర్థం పడుతుంది.

నిరుపయోగంగా మరుగుదొడ్లు

కాంట్రాక్టర్ల అవతారం ఎత్తిన నాయకులు : భట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నియోజకవర్గంలోని ఎంతో పేరుగాంచినది. అయితే ఈ పాఠశాలకు గత ప్రభుత్వం నాడు నేడు నిధుల నుంచి ఫేస్ వన్ గా కేటాయించింది. ఈ పాఠశాలకు దాదాపు రెండున్నర కోట్ల వరకు నిధులను విడుదల చేసింది. అయితే నేటికీ ఈ పాఠశాలలో ఏర్పాటుచేసిన మంచినీళ్ళ కుళాయిలు, ప్లేట్లు కడుక్కునేందుకు ఉపయోగించే కుళాయిలు అంతేకాకుండా బాలికల టాయిలెట్లు వంటివి నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ లో ఉన్న బట్ట మోహన్ రావు హైమావతి జిల్లా పరిషత్ హై స్కూల్ లో నాడు నేడు ఫేస్ టు లో ఎంపికైంది. ఈ పాఠశాల కు అదనపు తరగతి గదులు సైకిల్ షెడ్లు ఫ్లోరింగ్ టైల్స్ అలాగే ఫర్నిచర్ వంటి సమకూర్చుకునేందుకు కోటి తొంబై లక్షలు నిధులను విడుదల చేసింది. అయితే నేటికీ అదనపు తరగతి గదులు పునాదులు కూడా వేయకపోవడం విశేషం. అయితే ఈ రెండు పాఠశాలలో అధికార పార్టీకి చెందిన చోటా నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తడం ఈ దుస్థితి దాపురించిందని నూతన అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత అధికార పార్టీ నాయకులు ఎలాంటి నాసిరకం అలాగే నిధులు ఉండి కూడా పనులు నిలిపివేసిన సదరు గుత్తేదారులు అధికారులపై పునరాలోచన చేయాలని బాధ్యత ఎంతైనా ఉంది.

వ్యవసాయ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పలు గ్రామాల రైతాంగం వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూన్ నెల మొదటిలోనే వర్షాలు కురవడంతో రైతాంగం వరి విత్తనాలను వెదజల్లే పనులు ప్రారంభించారు. మండలంలో 36 వేల ఎకరాలు సాగు భూమి వుండగా దాన్లో 10 వేల ఎకరాల లో రైతులు 13 18 రాకం విత్తనాలను ఎదజల్లారు. వర్షాల ఆధారంగా జల్లే ఈ విత్తనాలు వర్షాలు రాకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు చెప్తున్నారు. ఎందుకంటే పంట కాలువలు సాగునీటిని ఇంకా విడుదల చేయలేదు కాబట్టి ముందుగా వర్షాన్ని ఆధారంతో వరి విత్తనాలు ఎద జల్లే రైతులు వర్షం కురవకపోతే నష్టపోయే అవకాశం ఉంది. కావున జూన్ 20 తర్వాత వ్యవసాయ పనులను రైతులు ప్రారంభిస్తే బాగుంటుందని కొంతమంది రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే జల వనరుల శాఖ అధికారులు పంట కాలవల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు చర్యలు ఇంతవరకు ప్రారంభించలేదు. ఇలాగే తొలగించని పరిస్థితి గత సంవత్సరం జరగటంతో భారీ వర్షాలకు రైతులు పండించిన పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతుంది.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పాల ఉత్పత్తి దారుల సంఘ సభ్యులు

అనమనపూడిలో అన్నసమారాధన

ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) : ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా నందివాడ మండలంలోని అనమనపూడి గ్రామ పంచాయతీ శివారు గొంగళ్ళ మూడి గ్రామంలోని కళ్యాణ మండపంలో సుమారు 500 మందికి పైగా అన్న సమారాధనలు నిర్వహించినట్లు గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లూరి మురళీకష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లేశ్వ రరావు, తిరుమలరెడ్డి, కష్ణయ్యస్వామి పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి : నందివాడ మండలంలోని గొంగళ్ళమూడి గ్రామంలో విజయ డైరీ గొంగళ్ళమూడి మహిళ పాల ఉత్పత్తిదారుల స్వయం సహాయక సహకార సంఘ అధ్యక్షులు ద్రోణవల్లి ఉషారాణి, సంఘ సభ్యులు వెలగా రాణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనేని అన్నపూర్ణ, నేర్సు లక్ష్మి, శిరీష, లక్ష్మీ, అడుసుమల్లి కష్ణయ్య స్వామి, వెలగా నాగమల్లేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార ప్రత్యక్ష ప్రసారాన్ని టీవీ ఏర్పాటు చేసి వీక్షించినట్లు గ్రామ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు తెలిపారు. ప్రధాన సెంటర్లో బాణాసంచాలతో టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు పండుగను జరుపుకున్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో నిరంతరం శ్రమించే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం, వాసవి క్లబ్ గన్నవరం మిత్ర బందం ఆధ్వర్యంలో దాతలు కష్ణారావు గన్నవరం సెంటర్లో బుధవారం ప్రజలకు ఉచితంగా పెరుగన్నం అందించారు. కొంతమందికైనా తన సేవలు అందించాలన్న సదాశయంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం పదులు దాటి వందలు దాటింది. అయినా మొక్కవోని పట్టుదలతో దాత కష్ణారావు ఎంతమందికైనా మనం పెరుగన్నం వడ్డిద్దాము అనే లక్ష్యంతో ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరికి పెరుగన్నం అందించారు. గన్నవరంలో బుధవారం సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం మహెూత్సవానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విశేషంగా ఆ పార్టీ నాయకులు అధికారులు అభిమానులు తరలివచ్చారు. వారందరూ సమయానికి ఆహారం లేక పడుతున్న ఇబ్బందులను గమనించిన దాత వెంటనే ఒక నిర్ణయం తీసుకుని తన వంతు సహాయంగా వెంటనే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం, వాసవి క్లబ్ గన్నవరం మిత్ర బందం సహకారంతో పెరుగన్నం అందించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నిరుపేదలకు సహాయ సహకారాలు అందించేందుకు కషి చేస్తామని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్ అన్నారు. మండలంలోని కవుతరం గ్రామంలోని రామన్న శ్రీను భార్య అనారోగ్యం, ఇంటి నిర్మాణం విషయంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలిసిన కవుతరం జనసేన పార్టీ నాయకులు తూము వెంకటరత్నం ఇంటి నిర్మాణానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జనసేన పార్టీ తరఫున బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి , సంయుక్త కార్యదర్శి కటకం కొండ , పార్టీ నాయకులు సాయన శ్రీనివాసరావు, సాయిన నాగరాజు, కూనపరెడ్డి నాగచైతన్య, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిసి సంఘం నాయకులు

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి - గుడివాడ : ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం స్థానిక ముబారక్ సెంటర్‌లో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జబీన్, షేక్ ఇబ్రహీం, మొహమ్మద్ రఫీ, షేక్ కరీముల్ల, షేక్ రబ్బానీ, మౌలాలి, పట్టపు చిన్న, దాసు, బాజీ, అజ్మతుల్ల, మొబీన్, పైడి కోటేశ్వరరావు, చాన, బాజీ, భాషా, అన్వర్, సత్తార్, సలీం, మున్న, రియాజ్, ఆయుబ్, పాల్గొన్నారు.

అలాగే నూతనంగా ఏర్పడిన రాష్ట్ర మంత్రి వర్గంలో 8మంది బిసిలకు చోటు కల్పించినందుకు బిసి సంఘం అధ్యక్షులు దారం నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణి చేశారు. స్థానిక నెహ్రుచౌక్ సెంటర్‌లో బిసి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నియోజవర్గ అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు, లోయ శివాజీలతో కలసి నియోజవర్గ బిసి సంఘం అధ్యక్షులు దారం నరసింహారావు మాట్లాడారు. ఈ కర్యక్రమంలో కొలుసు రాజా, గొర్ల శ్రీలక్ష్మీ, లోయ విజయ్, కర్నాట రాంబాబు, కొలుసు ముసిలి, బోయిన రాజా, తోట శ్యామలరావు, తుమ్మ రమేష్, మసిముక్కు గోపాలకృష్ణ, బి.నాగరాజు, ఫణి పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

టిడిపి విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి చల్లపల్లి : చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సమగ్ర అభివద్ధి సాధిస్తుందని టీడీపీ చల్లపల్లి మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం యార్లగడ్డలో టీడీపీ విజయోత్సవ వేడుకలు, చంద్రబాబు ప్రమాణం స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోర్ల రాంబాబు భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సీనియర్ టీడీపీ కార్యకర్తలను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు తొట్టెంపూడి శివ రంగారావు, సీనియర్ నాయకులు తొట్టెంపూడి పెద్ద రంగారావు, తొట్టెంపూడి రాధాకష్ణ, చీకుర్తి నాగేశ్వరరావు, తుటారం కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-కోడూరు : మండల పరిధిలోని పెదఉల్లిపాలెంలోని ఏసు తిరుహదయ దేవాలయం (ఆర్సీఎం చర్చి) వందేళ్ళ వేడుకల్లో భాగంగా బుధవారం మరియతల్లి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో మరియమాత స్వరూపాన్ని ఉంచి విశ్వాసులు భుజాలకెత్తుకుని మేళ తాళాలతో ఊరేగించారు. కోడూరు ఆర్సీఎం చర్చి విచారణ గురువు చౌటపల్లి ప్రశాంత్ విశ్వాసుల ఇళ్ళ వద్ద ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్సీఎం సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు పర్యవేక్షించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
గురువారం
13 జూన్ 2024

వేదికపై ఆశీనులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరీ, జెపి నడ్డా, అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అట్టహాసంగా ప్రమాణస్వీకారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్క్ మేధా టవర్స్ సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చంద్రబాబు నాయుడుచే ప్రమాణ స్వీకారం చేయించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కింజరపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ తదితర కేంద్ర మంత్రుల తోపాటు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సినీ నటులు చిరంజీవి, ప్రముఖ తమిళ సినీ నటులు రజనీకాంత్, సినీ నటులు, శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ, రామ్‌చరణ్, నాగబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులుగా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి.

సభా ప్రాంగణం నిండిపోవడంతో రోడ్డుపైనే ఉన్న ప్రజలు, టిడిపి కార్యకర్తలు

సభా వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు

సభకు హాజరైన ప్రజానీకం

చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై వాహనాల బారులు

ఆలింగనం చేసుకుంటున్న పవన్‌కళ్యాణ్, నారా లోకేష్

ప్రమాణస్వీకారానికి హాజరైన హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ, తమిళనటుడు రజనీకాంత్ భార్య లత, చిరంజీవి

ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చిరంజీవి, పవన్‌కళ్యాణ్

ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

మంత్రి కొల్లు రవీంద్రతో కరచాలనం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ప్రమాణస్వీకారానికి హాజరైన హీరోలు చైతన్యకృష్ణ, నారా రోహిత్, రామ్‌చరణ్

ప్రమాణస్వీకారానికి హాజరైన బాలకృష్ణ సతీమణి, కుమార్తెలు, మనువడు దేవాన్ష్

సభకు హాజరైన ప్రజానీకం

సభకు వచ్చిన వారికి ఆహార పొట్లాలు అందిస్తున్న దృశ్యం

చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై వాహనాల బారులు

సభకు హాజరైన ప్రజలు

స్తంభించిన ట్రాఫిక్

జాతీయ రహదారిపై వారధి నుంచి గన్నవరం వరకు నిలిచిన వాహనాలు

ప్రజాశక్తి-విజయవాడ: సిఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ స్తంభించింది. బుధవారం ఉదయం నుంచే మొదలైన ట్రాఫిక్ సమస్య రాత్రి వరకు కొనసాగింది. ప్రకాశం, గుంటూరు, ఉమ్మడి కృష్ణా, ఉభయగోదావరితో పాటు ఉత్తరాంధ్ర నుంచి ఇటు రాయలసీమ వరకు అంచనాకు మించి భారీ సంఖ్యలోనే ప్రజలు తరలివచ్చారు. ప్రధానంగా బెంజ్ సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, మహాత్మాగాంధీ రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డు, విజయవాడ కనకదుర్గ వారధి నుంచి రామవరప్పాడు వరకు హైవేపై, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ పైన, దిగువన ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోయింది. విజయవాడ రూరల్ నుంచి గన్నవరం వరకు కూడా ట్రాఫిక్ స్తంభించింది. కిలోమీటర్ల పొడవున వేలాది వాహనాలు ఆగిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమాన్ని ముగించుకుని అక్కడి నుంచి దుర్గగుడిని సందర్శించడానికి వచ్చిన వారితో గుడి పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. దీంతో వారధి వద్ద నుంచి పిఎన్ బస్‌స్టేషన్ వరకు ఎన్‌హెచ్ 65 రహదారిపై,

విజయవాడ నుంచి బందర్ వైపు వెళ్లే రహదారిపై కూడా వాహనాలు ఆగిపోయాయి. విజయవాడ టు కలకత్తా, మద్రాస్, హైదరాబాద్ రూట్లలో కూడా వాహనాలు ఆగిపోవడంతో ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు. బెంజిసర్కిల్ ఏరియా మొత్తం నాలుగు వైపుల వాహనాలు జనంతో కిటకిటలాడిపోవడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి పోలీసులకు కత్తిమీద సాములాగా తయారయింది. వారు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పెరిగిపోయిన వాహనాల రద్దీతో ఒకానొక దశలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయలేక చేతులెత్తేసి,పదుల సంఖ్యలో ఉన్న ట్రాఫిక్, సివిల్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించాల్సి వచ్చింది.

పుస్తకాలను పరిశీలిస్తున్న విద్యాశాఖాధికారి నరసింహారావు

సకాలంలో విద్యార్థుల కిట్లను అందిస్తాం

ప్రజాశక్తి - గంపలగూడెం: 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించి, విద్యార్థులకు అవసరమైన (స్టూడెంట్ కిట్స్) బెల్టు, బూట్లు, నోట్ పుస్తకాలు, టెక్స్ పుస్తకాలు మరియు డ్రెస్ మెటీరియల్ త్వరలో అందజేస్తామని స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. ఈ మేరకు స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎంఈఓ 1,2,లు (పివిడిఎల్ నరసింహారావు, శ్యాముందర్)లు మండల ఉపాధ్యాయ యూనియన్ల ప్రతినిధులతో సమావేశమైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీ అనగా గురువారం పాఠశాలలు పునర్ ప్రారంభాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు చిరునవ్వుతో ఆహ్వానం పలకాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రారంభ సమయంలో ఉద్యోగ విరమణ పొందిన పలుపోట్ల ఉపాధ్యాయుల సక్రమ రీతిలో తాత్కాలిక సర్దుబాటు చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజనం, వాతావరణ పరిస్థితుల్లో సమస్యలు తలెత్తకుండా అందరి పర్యవేక్షణ ఉండాలన్నారు. బుధవారమే తెలుసుకోవలసిన పాఠశాలలకు ఒకరోజు వాయిదా పడిన విషయం తెలిసిందే.

వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అవగాహన కల్పిస్తున్న రాజ్యలక్ష్మి

భూసార, మట్టి నమూనాల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల పరిధిలోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారిణి రాజ్యలక్ష్మీ మండలంలోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు మట్టి నమూనాల సేకరణ, ఆన్లైన్ యాప్‌పై దిశానిర్దేశం చేశారు. విస్సన్నపేట మండల పరిధిలోని ప్రతి రైతు భరోసాకేంద్రం పరిధిలో ఇచ్చిన టార్గెట్ ప్రకారము మట్టి నమూనాలను సేకరించాలని తెలియజేసారు. తమ పంట పొలాల్లో భూసార పరీక్ష చేయించుకోదలచిన రైతులు సంబంధిత రైతు భరోసాకేంద్రం సిబ్బందిని వివరాలతో సంప్రదించి భూసార పరీక్షను చేయించుకోవలసిందిగా ఎ.ఒ రాజ్యలక్ష్మి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం మైలవరంలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

కంచికచర్లలో విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - కంచికచర్ల : సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని మండల టిడిపి ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు, మహిళలతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బంకు సెంటర్ నుంచి బయలుదేరి సెంట్రల్ బ్యాంక్ రోడ్, గొట్టుముక్కల రోడ్డు, నెహ్రూ సెంటర్, పెద్ద బజారులో వినాయకుడి గుడి వద్ద మహిళలు101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు చంద్రబాబు ప్రమాణస్వీకారం సమయంలో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, గుత్త ఓంకార్, వేమా వెంకట్రావు తాడపనేని లక్ష్మణరావు అట్లూరి నాని రాష్ట్ర బి సి సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కారు, లారీ ఢీకొని వ్యక్తి మృతి

ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఐదుగురికి గాయాలైన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న మారుతి ఎర్టిగా కారు కంచికచర్ల మండలం పరిధిలో కీసర స్వర్ణ టోల్ ప్లాజా సమీపంలోకి రాగానే కారు డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో అదే రహదారిలో ముందు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బొమ్మల రామాలయం మండలం కంచల్ తండాకు చెందిన దిరావత్ నరేంద్ర (34) అక్కడికక్కడే మృతిచెందగా డ్రైవర్ తుమ్మల శివ, భూక్యా రాజు, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లారీని ఢీకొన్న కారు (దిగువ చిత్రంలో) మృతుడు తెలంగాణకు చెందిన దిరావత్ నరేంద్ర

సిపిఎం సీనియర్ నాయకుడు బత్తుల వర్ధంతి

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం సీనియర్ నాయకులు బత్తుల సుధాకరరావు 9వ వర్ధంతి తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బుధవా రం సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పంతంగి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఆయన చిత్ర పటానికి సీనియర్ నాయకులు నూకల సత్యనారాయణ పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసం దర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు విలువలను చివరివరకూ పాటించిన ఆదర్శ వ్యక్తి బత్తుల సుధా కరరావు



బత్తుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

అన్నారు. కమ్యూనిస్టుగా ఉండటమే కాకుండా కుటుంబసభ్యులు కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దటం హర్షణీయమన్నారు. ఆర్టీసీలో ఉద్యోగం చేసుకుంటూ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడి మంచి కార్మికుడిగా పేరు తెచ్చుకున్నారని సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ.భద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, మండల కార్యర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, సుధాకరరావు కుటుంబ సభ్యులు, పార్టీ సభ్యులు, సాను భూతిప రులు హాజరయ్యారు.

ముగిసిన స్వచ్ఛంద బడిబాట

ప్రజాశక్తి - తిరువూరు : విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలనే ఉద్దేశంతో గత నెల రోజులుగా చేస్తున్న స్వచ్ఛంద బడిబాట కార్యక్రమం బుధవారం ముగిసిన ట్లు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం.జి.ఆదిలక్ష్మి తెలిపారు. గానుగపాడు, టేకులపల్లి, చౌటపల్లి, జి. కొత్తూరు, చింతలపాడు తదితర గ్రామాల్లో బడిబాట చేపట్టినట్లు పిల్లను బడిలో చేర్పించినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయ సిబ్బంది సాయిరాం, రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివరావు, వెంకటేశ్వ ర్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన కార్యకర్తలు, నాయకులు

ప్రజాశక్తి - వత్సవాయి : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వత్సవాయి మండలం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, తరలి వెళ్లారు. ఆయా గ్రామాల నుండి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, పోలంపల్లి నుండి కిలారు చిన్ని, ఆవుల రామారావు, డబ్బా కు పల్లి నుండి బీసీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరుద్ర నాగేశ్వరావు, మన్నే నారాయణరావు, కర్నాటి రఘు, తదితర నాయకులు తరలి వెళ్లారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No.42/2019
Between:
1)సమ్మెట బసవరావు
2)సమ్మెట సాంబశివరావు ...అప్పెలెంట్లు
మరియు
సమ్మెట శంకరరావు & అదర్స్ ...రెస్పాండెంట్స్
To,
రెస్పాండెంట్స్: 3 & 13
R3) విజయ శ్రీ, D/o. (లేటు) సుబ్బారావు
డోర్ నెం.7-26-137, శారదానగర్, సఫిల్‌గూడ, సికింద్రాబాద్
R13) వడ్డె దుర్గా ప్రసాద్, S/o. రామారావు
కాలువబండ దగ్గర, పామర్రు
పై నెంబరు అప్పీలులో 3వ మరియు 13వ రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం ది.25-06-2024 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం|| 10-30 ని||లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-06-2024
మచిలీపట్నం,
ది.04-06-2024
వి.వి.వరదరాజులు
అప్పెలెంట్లు తరపున న్యాయవాది

మొక్కుబడి చెల్లింపు

ప్రజాశక్తి - నందివాడ (గుడివాడ) : ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా 101 కొబ్బరికాయలతో వల్లూరి సాంబశివరావు సతీమణి వల్లూరి పూర్ణ కుమారి మొక్కు చెల్లించుకున్నారు. బుధ వారం నందివాడ మండలంలోని అనమన పూడి గ్రామపంచాయతీ శివారు గొంగళ్ళ మూడి గ్రామంలో మొక్కును చెల్లించు కున్నారు. గ్రామ సర్పంచ్ అడుసుమల్లి సీతా మహాలక్ష్మి, గ్రామ వైస్ సర్పంచ్ కొమ్మినేని పద్మ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

యుఎస్ కౌన్సిల్ జనరల్ జెన్నీఫర్ లారెన్స్‌కు ఆళ్ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గన్నవరం : ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ యూఎస్ ఎంబసీకి సంబంధించిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ ను అదే గ్యాలరీలో అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టిడిపి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు జెనిఫర్ లార్సన్ ను ప్రత్యేకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెనిఫర్ లర్సన్ తో ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు మాట్లాడుతూ ... మా కుమారుడు కుమార్తె యుఎస్ లోనే ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఉన్నారు అని ఆమెకు తెలియజేశారు. దీనిపై స్పందించిన జెన్నీఫర్ లార్సన్ "ఆళ్ళ" తో మాట్లాడుతూ.. యూఎస్ఏ కు ఇండియా నుంచి ప్రత్యేకంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీర్లు టెక్నో గ్రాట్లు, ప్రముఖ మల్టీ నేషనల్ సాఫ్ట్ వెర్ కంపెనీలలో కీలక స్థానాలలో ఉంటూ అమెరికా దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసలు తెలియజేశారు.

గరికపర్రులో మొక్కులు తీర్చుకున్న బిసి నేతలు

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : మండలంలో గరికపర్రులో బుధవారం బీసీ నేతలు పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తొలిసారి వర్ల కుమార్ రాజా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా తమ మొక్కలను చెల్లించుకున్నారు. పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వీరంకి పరుశురాం ఆధ్వర్యంలో గరికపర్రు గ్రామ గౌడ్ పాలెం కార్యకర్తలు పంచముఖ ఆంజనేయ స్వామికి 108 కొబ్బరికాయలు మొక్కుబడి తీర్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు వీరంకి చిరంజీవి, బోలెం వెంకటేశ్వరరావు, వీరంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మోరే కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ వైసిపి సీనియర్ నాయకులు మోరే రామారావు దశదిన కార్యక్రమంలో బుధవారం ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చర్చల ఫలితంగా నిధులు విడుదల

త్వరలో పనులు పూర్తి చేస్తామన్న ఎన్‌టిటిపిఎస్ అధికారులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాలుష్య నియంత్రణపై పోరాట సమితి తరపున రాజేంద్ర కుమార్, హైదర్, మాధురి, భవాని, భద్ర, వేణుగోపాలరావు ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్, ఇతర అధికారులను కలిసి గతంలో ఇచ్చిన హామీల గురించి బుధవారం చర్చలు జరిపారు. దీనిపై స్పందించిన ఎన్‌టిటిపిఎస్ అధికారులు ప్రభుత్వం నుంచి 4 కోట్ల రూపాయలు సిఎస్ఆర్ నిధులు విడుదల చేశారు. వాటిని జిల్లా కలెక్టర్‌కు అప్పగిస్తున్నట్లు చెప్పారు. వాటిని కలెక్టర్ ద్వారా ఖర్చు చేస్తారని చెప్పారు. ఇక్కడ మెడికల్ క్యాంపుల కోసం తక్షణమే రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఒక్క వారం రోజుల్లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు. గ్రీన్ బెల్ట్, ప్లాంటేషన్ కోసం రూ.30 లక్షల నిధులు వచ్చాయని, త్వరలో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి గ్రీన్ బెల్ట్ నిధులు ఖర్చు చేస్తామని చెప్పారు. కాలుష్య నియంత్రణ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి గతంలో ఇచ్చిన 10 కోట్లకు అదనంగా 18 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. 1వ, 2వ యూనిట్ల నుంచి కాలుష్య ప్రభావం లేదని జూన్ 20 నుంచి యూనిట్ 5 మరమ్మతులు,

చర్చల్లో పాల్గొన్న సమితి సభ్యులు, ఎన్‌టిటిపిఎస్ అధికారులు

కొత్త ఇఎస్‌పి పరికరాలు అమర్చే పనులు ప్రారంభించి 20 రోజుల్లో పూర్తి చేయడం, యూనిట్ 4 జూలై 20 నుంచి ప్రారంభించి 20 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. యూనిట్ 7,500 మోగావాట్స్ ఆగష్టు 1వ తేదీ నుండి మొదలు పెట్టి 45 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వర్క్ షెడ్యూల్ తయారు చేసినట్లు తెలిపారు. అన్ని యూనిట్‌లు 6 నెలలో పూర్తి చేసి కాలుష్యం పూర్తిగా నియంత్రిస్తామని అధికారులు చెప్పారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-విజయవాడ: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు.ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆయన చాంబర్లో కార్మిక, మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహనా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరిలో అవగాహన చైతన్యం కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్త ఆధ్వర్యంలో 2002 నుండి ప్రతి ఏడాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కషిని అభినందించారు. అన్ని శాఖల సమన్వయంతో బడి ఈడు బాలలను బడిలో చేర్చేలా ప్రతి ఒక్కరు కషి చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. అనంతరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణకు కలిసి కషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డా. వెలగా జోషి, కార్మిక శాఖ అధికారులు శ్రీనివాసరావు, మహేశ్వరరెడ్డి, రత్నకుమారి, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఎం. రాజేశ్వరరావు, కిరణ్ కుమార్, శారద, రాణి, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కోటి ప్రకాష్ కుమార్, బచ్పన్ బచావో ఆందోళన్ (బీబీఏ) కోఆర్డినేటర్ కె. శ్రీకాంత్, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు హదయ రాజు, మోహనకష్ణ, సునీల్, సంయుక్త ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.

'ఇగ్నైట్' ఫెస్ట్‌ని నిర్వహించిన విజ్ఞాన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్, విజ్ఞాన్ ఆన్‌లైన్ విజయవంతంగా తమ వార్షిక కార్యక్రమం 'ఇగ్నైట్'ను నిర్వహించినట్లు సంస్థ సిఇఒ శ్రీకాంత్ నందిగాం తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఆన్‌లైన్ కమ్యూనిటీ ప్లాట్‌ఫారమ్, వివో ఎక్స్ (విజ్ఞాన్ ఆన్‌లైన్ ఎక్స్పీరియన్స్) ఈ సమావేశం నిర్వహించిందన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్ ఆన్‌లైన్ రెండింటి నుండి పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు అభ్యాసకులను ఒకచోట ఇది చేర్చిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాన్ కమ్యూనిటీని ఏకం చేయడం, నెట్‌వర్కింగ్, కనెక్షన్ కోసం ఒక ప్రాంగణం అందించాలనే తన లక్ష్యం 'ఇగ్నైట్' నెరవేర్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ సంగీతం, నృత్య ప్రదర్శనలు, సరదా కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లు, ముఖాముఖి చర్చల కోసం పుష్కలమైన అవకాశాలు లభించాయని తెలిపారు. తమ అభ్యాసకులను విజ్ఞాన్ క్యాంపస్‌కి స్వాగతించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అవనిగడ్డలో సంబరాలు జరుపుకుంటున్న కూటమి నాయకులు

కూటమి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - అవనిగడ్డ : రాష్ట్రంలో నాలుగోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు మొట్టమొదటిసారిగా పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని పురస్కరించుకొని అవనిగడ్డలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బుధవారం అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్లో వీరంతా కేక్ కట్ చేసి చంద్రబాబు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు బండే రాఘవ బచ్చు రఘునాథ్ కడప శ్రీనివాసరావు మండలి రామ్మోహన్రావు దాసినేని శ్రీనివాసరావు మొగల్ మురాద్ బేగ్ గుంటూరు వినయ్ లింగం బాబురావు జనసేన నాయకులు పోష డ పూ రత్న గోపాల్ కొండవీటి మధుసూదన్ రావు కంచర్ల ఆనంద్ కోట సాయి పాల్గొన్నారు.

పంపిణీకి పుస్తకాలు, బ్యాగులు

పజాశక్తి - పమిడిముక్కల : నేటి నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు బుధవారం ఆయన మండల విద్యాశాఖ కార్యాలయంలో మాట్లాడుతూ పాఠశాలకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫారాలు పంపిణీ చేస్తామని పాఠశాలలో పరిశుభ్రత పాటిస్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మంటాడ తాడంకి లంకపల్లి అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల ప్రారంభి స్తున్నట్లు చెప్పారు. విద్యార్థులందరూ హాజరు కావాలని తల్లిదండ్రులు విద్యార్థులను పంపించాలని ఆయన కోరారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అజిత్ సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన బుధవారం జరిగింది. కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ లలిత జ్ఞాపకార్థం 31నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన చేస్తున్నామన్నారు. ఫ్రిజ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి మాట్లాడారు. కార్య క్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : జయహో బీసీ సభలో విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసి విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి సీఎం చంద్రబాబును కోరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 8వ తరంముని మనవడు వీరంభట్లయ్య స్వామి సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నగరానికి విచ్చేసిన సందర్భంగా పాయికాపురంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి పూలదండలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి తమ సామాజిక వర్గం పూర్తిస్థాయి సహకారాన్ని అందించిందని పేర్కొన్నారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వారసులు వీరంభట్లయ్య స్వామి మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం పనిచేసిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాస చక్రవర్తి సేవలను ప్రభుత్వం గుర్తించి ఆయనకు సముచిత గౌరవం కల్పించాలని పేర్కొన్నారు.

బిసి నాయకుల నిరసన

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు:: రాష్ట్ర నూతన ప్రభుత్వ మంత్రి వర్గ విస్తరణలో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్‌కు ప్రాతినిధ్యం కల్పించకపోవడం పట్ల దేశం పార్టీ బి సి నాయకులు రేగండ్ల రవి కుమార్ నిరసన వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన మంత్రివర్గ విస్తరణ లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ జిల్లాకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా విజయం సాధించిన శ్రీ రాం రాజ గోపాల్‌కు నూతన మంత్రి వర్గంలో ఎందుకు అవకాశం ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.

టిడిపి, జనసేన నేతల సంబరాలు

ప్రజాశక్తి - ఘంటసాల : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శ్రీకాకుళం గ్రామంలో తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), జనసైనికుల ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీల నేతలు బాణసంచా కాల్చి సంబ రాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా తాడికొండ చిన్న మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు విముక్తి కలిగి ప్రజా పాలన వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, శీలంవారి పాలెం, అచ్చంపాలెం, సూరపనేనివారి పాలెం, వీరమాచినేనివారి పాలెం, పాపవినాశనం, తెలుగురావు పాలెం గ్రామాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న నాయకులు

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : కారు డోర్ తగిలి భార్యాభర్తలిద్దరూ గాయాలపాలైన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... సింగవరం గ్రామానికి చెందిన మారయ్య, అతని భార్య మందుల కోసం ద్విచక్రవాహనంపై ఖమ్మం వెళ్తున్నారు. లింగాల గ్రామ సెంటర్‌కి రాగానే ఎదురుగా వెళ్తున్న కారు సడన్‌గా ఆగింది. కారులో ఉన్నవారు కిందకి దిగేందుకు తీసిన డోర్ బండిపై వెళ్తున్న భార్యాభర్తలకు తగిలి కింద పడిపోయారు. దీంతో మారయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన మారయ్యను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వత్సవాయి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా ఉపాధి కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణ జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జూన్ 14వ తేది అనగా శుక్రవారం నాడు విజయవాడలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి వారి కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజీ నందు మేగా జాబ్ మేళా నిర్వహించనున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేగా జాబ్ మేళాలో లైఫ్ స్టైల్, జ్యోతి ఫెసిలిటీ మేనేజ్మెంట్,యాక్సిస్ బ్యాంక్,వరుణ్ మోటార్స్, విజేత స్టోర్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్, మాత్రే హెచ్.ఆర్ ప్రైవేట్ లిమిటెడ్, జయలక్ష్మి సి ఫుడ్స్, జే న్యూస్ సెక్యూరిటీస్ వంటి కంపెనీల్లో ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా దవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జీత భత్యం 12 వేల నుండి 25 వేల వరకు వేతనం లభిస్తుందని తెలియపరిచారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు. ఇతర వివరాలకు 8142416211 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఇంద్రకీలాద్రిపై సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్: దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడి ఆలయంలో బుధవారం షష్టి సందర్భంగా (ప్రతి నెలా షష్టి రోజున జరుపు) దేవస్థానం మహామండపం ఏడవ అంతస్తు నందు ఆలయ అర్చకులచే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం మంగళవాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్ఛారణలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామారావు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించగా, అర్చక సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు. షష్టి సందర్భంగా యాత్రికులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంలో విశేషంగా పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకార వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం: ఎన్డీయే కూటమి తరపున టిడిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణ స్వీకారం వేడుకలు బుధవారం ఉదయం తెదేపా సీనియర్ నాయకులు గంగవరపు మురళీ ఆధ్వర్యంలో సితార సెంటర్లో ఘనంగా నిర్వహించారు. గంగవరపు మురళీమోహన్ కార్యాలయం వద్ద ఎల్.ఈ.డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగో సారి పట్టాభిషేకం దశ్యాలు గంగవరపు మురళి ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌పై వందలాది మంది తిలకించారు. ప్రమాణ స్వీకారం మహోత్సవం పూర్తి కాగానే ఇక్కడ బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

భీమా జ్యుయలర్స్ కొత్త వెడ్డింగ్ కలెక్షన్ కహానీ - బ్రైడల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నమ్మకం, నాణ్యతకు పర్యాయపదంగా నిలిచిన భీమా జ్యువెలర్స్, తమ సరికొత్త వెడ్డింగ్ కలెక్షన్, 'కహానీ – బ్రైడల్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.రాజేష్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుకు తగినట్లుగా ఈ కలెక్షన్‌లో ప్రతి ఆభరణం ఒక ప్రత్యేకమైన కథను చెబుతుందన్నారు. అసమానమైన హస్తకళా నైపుణ్యం, సూక్ష్మ అంశాల పట్ల కూడా చూపే నిశిత శ్రద్ధకు, భీమా అచంచలమైన నిబద్ధతకు ఈ సున్నితమైన కలెక్షన్ నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి వధువు మరపురాని ప్రకాశంతో ప్రకాశించేలా చేస్తుందన్నారు. ఆమె ధరించిన ఆభరణాల వల్లే ఆమె ప్రయాణాన్ని చిరస్మరణీయం చేస్తుందన్నారు. ఈ కలెక్షన్‌లో అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నెక్లెస్‌లు మిరుమిట్లు గొలిపే చెవిపోగులు, సొగసైన గాజులతో సహా సూక్ష్మంగా రూపొందించిన ఆభరణాల శ్రేణిని కలిగి ఉందన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి-గన్నవరం : కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద బుధవారం జరిగిన చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా చంద్రబాబుతో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొణిదెల పవన్ కళ్యాణ్‌తో మంత్రిగా ప్రమాణం చేయించారు. అనంతరం మిగిలిన మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతోపాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, కిషన్ రెడ్డి, బండి సంజయ్, కింజరపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సినీనటులు చిరంజీవి, ప్రముఖ తమిళ సినీనటుడు రజనీకాంత్, శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ, సినీనటులు రామ్ చరణ్, నాగబాబు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు తొలుత ప్రధాని మోడీ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అతిథులు అభినందనలు తెలిపారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళారూపాలను ప్రదర్శించారు. జయహో జయహో అమరావతి అంటూ కళాకారులు నత్య ప్రదర్శన చేశారు.

ప్రధానికి చంద్రబాబు స్వాగతం

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొనేందుకు బుధవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 10.55 గంటలకు ప్రత్యేక విమానంలో ప్రధాని వచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మధ్యాహ్నం 1 గంటకు తిరుగు ప్రయాణమైన ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, బిజెపి నాయకులు సోము వీర్రాజు, రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం, టిడిపి ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్, బిజెపి స్టేట్ ప్రోటోకాల్ కో కన్వీనర్ పీయుష్ దేశాయి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజాబాబు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కుమార్ స్వామి, జనసేన పార్టీ శ్రీకాళహస్తి ఇన్చార్జి వినూత కోటా, రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ దారం అనిత, అధికార ప్రతినిధులు పి.గౌతమ్ రాజ్, శ్రీకాంత్, టిడిపి కార్యదర్శి టీడీ జనార్దన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్ల కోసం తోపులాట

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున జనం, పార్టీకి నాయకులు కార్యకర్తలు బుధవారం గన్నవరం వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంటకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసింది. అయితే మధ్యాహ్నం కావడంతో జనం భోజనం కోసం ఎదురుచూశారు. హోటళ్లల్లో ఎక్కడా భోజనం లేదు. దీంతో ఆకలితో అలమటించారు. ఈ క్రమంలో భోజనం ప్యాకెట్లతో కేసరపల్లి సెంటరుకు వచ్చిన లారీ వద్దకు జనం ఎగబడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. లారీలో తెచ్చిన భోజనం ప్యాకెట్లు పావుగంటలో అయిపోయాయి. ప్యాకెట్లు దొరకని వారంతా నిరుత్సాహంగా వెళ్లిపోయారు.

అడుగడుగునా అడ్డగింపులు...
తిరగబడ్డ తెలుగు తమ్ముళ్లు...

సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు జనం కార్లలో తరలిరవడంతో గన్నవరంలో సందడి వాతావరణం చోటుచేసుకుంది. అయితే పోలీసులు హనుమాన్ జంక్షన్, వీరవల్లి, గన్నవరం ఏరియాల్లో జాతీయ రహదారిపై భారీ కేట్లు ఏర్పాటు చేసి అడుగడుగునా జనాలను అడ్డుకున్నారు. పాసులు ఉన్నాయని చెప్పినా వినలేదు. కార్లు వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డగించారు. కార్లను రోడ్డు పక్కన పెట్టి నడిచి వెళ్లాలని చెప్పడంతో ఐదు కిలోమీటర్ల పొడవున నడుచుకుంటూ నాయకులు, కార్యకర్తలు కేసరపల్లి వెళ్లడం కనిపించింది. గాంధీ బొమ్మ సెంటర్లో పోలీసులతో తెలుగు తమ్ముళ్ల వాగ్వాదానికి దిగారు. అయినా పోలీసులు నెమ్మదిగా ఉండి అందరికీ సర్దుబాటు ధోరణిలో సమాధానం చెప్పారు. బారికేడ్లుతో పోలీసులు ఆటంకాలు క ల్పించారు. సభకు వెళ్లేవారితోపాటు ఆయా గ్రామాలకు వెళ్లే వారినికూడా ఆపివేశారు. అటు నున్న, రామవర్ప్పాడు ఇన్నర్‌రింగ్ రోడ్డ్, పురుషోత్తపట్నం, విఎన్ పురం కాలనీ, కోనాయి చెరువు, పిన్నమనేని ఆస్పత్రి, శ్రీనివాస్ హేచరీస్, కంకిపాడు రోడ్ ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అందరినీ సభాస్థలికి వెళ్లకుండా నియంత్రించారు. దీంతో రోడ్లపైనే వేలాదిమంది ఉండిపోయారు. మరోవైపు విజయవాడ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు గాని ఆటోలు గానీ లేకపోవడంతో సాధారణ ప్రయాణీకులు నానా అగచాట్లు పడ్డారు. బైకుల వారిని సైతం విజయవాడ వెళ్లకుండా అడ్డుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో వీఐపీల రాకతో సందడి నెలకొంది.

అపశృతి

సభా కార్యక్రమానికి వచ్చిన నూజివీడు మండలం తుక్కులూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నాయుడు ఏసురత్నం గుండెపోటుతో మరణించాడు. సభ నుండి తిరిగి వెళుతూ మార్గమధ్యంలో పొట్టిపాడు దగ్గర భోజనం చేస్తుండగా ప్రాణాలు విడిచాడు.

మాలకొండా రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

సంతాప సభలో భవన నిర్మాణ కార్మికుల నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మిక నేత జంగా మాలకొండా రెడ్డి సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు తెలిపారు. అనారోగ్యంగా ఇటీవల మృతిచెందిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పశ్చిమ సిటీ గౌరవాధ్యక్షులు జంగా మాల కొండారెడ్డి (జె.ఎం.రెడ్డి) సంస్మరణ సభ భవానీపురంలోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సిఐటియు నాయకులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఎ.వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, శంకర్‌లు పాల్గొని తొలుతగా జె.ఎం.కొండా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిల్లి నరసింహారావు మాట్లాడుతూ బిల్డింగ్ రంగంలో తాను పనిచేసుకుంటూనే, సిఐటియు యూనియన్‌లో కార్మికుల పక్షాన అనేక సేవలందించేవారని కొనియాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఎల్లవేళలా అండగా నిలిచేవారని తెలిపారు. ఆయన మరణం బిల్డింగ్ రంగానికి చెందిన కార్మికులకు తీరని లోటన్నారు. ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుక లేకపోవటంతో 2019లో అనేకమంది భవన నిర్మాణ కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బోయి సత్యబాబు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో సిపిఎం మోటూరు హనుమంతరావు కార్యాలయం నిర్మాణంలో అనేక విధాలుగా సేవలు అందించటంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్. సుబ్బారెడ్డి, ఇ.వి. నారాయణ, కె. సూరిబాబు, వెంకట్రావు (చౌదరి), అంబులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కొండా రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈఏపి సెట్ 2024లో

శారద విద్యా సంస్థలకు అత్యుత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇఎపి సెట్ – 2024 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో నగరంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని శారద విద్యా సంస్థల చైర్మర్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శారదా విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఆర్.సింధుసిరి 484వ ర్యాంకు, ఎ.మధు మేఘన 543వ ర్యాంకు, యస్.సంగీత లక్ష్మీ 588వ ర్యాంకు, వి.తోరణ్ కార్తీక్ 1058వ ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే ఎ.సంపత్ 1065వ ర్యాంకు, ఎ.సంజయ్ 1070వ ర్యాంకు, యం.లావణ్య 1160వ ర్యాంకు, ఎం.శర్వాణి 1270వ ర్యాంకు, కె.నాగరాహుల్ 1423వ ర్యాంకు, సి.హెచ్. సిద్దార్ధ 2109వ ర్యాంకు సాధించి డేస్కాలర్స్ కళాశాలలోనే అత్యుత్తమ ప్రతిభ కనపరచారని తెలిపారు. తమ సంస్థ విద్యార్థులు జెఇఇ మెయిన్స్‌లోనే కాకుండా ఎంసెట్‌లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. తమ విద్యా సంస్థలకు చెందిన 120 మంది విద్యార్థులు ఈఏపి సెట్ 2024 ప్రవేశ పరీక్షలో 10వేలలోపు ర్యాంకులు సాధించారని అన్నారు. ఇటువంటి అద్భుతమైన ఫలితాలను సాధించడం తమ చాలా సంతోషంగా ఉందన్నారు. శారద విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ కేవలం 850 మంది విద్యార్థులతో ఏపి ఎంసెట్ 2024 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో సగం మందికిపైగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అన్నారు. తమ విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థి కూడా జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు చదువులో ఎటువంటి వత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో చక్కటి క్రమశిక్షణతో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల అడ్వైజర్ ఇ.యస్.ఆర్.కె. ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు అభినందించారు.

కార్తీక్

మేఘన

సంపత్

సంగీత

సంజయ్

సింధు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.